


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 24-3-2026 పేజీ :12


# పోలీసు విధులను ఆటంకపరిచిన వారిపై కఠిన చర్యలు

24 గంటలు ప్రజారక్షణలో పోలీసు వ్యవస్థ

జిల్లాలో ఇప్పటివరకు మూడు కేసుల నమోదు

కటకటాల్లోకి ముగ్గురు నేరస్తులు

నార్నూర్, ఉట్నూర్, ఇచ్చోడ లలో జరిగిన మూడు ఘటన లు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో శాంతి భద్రతలను కా పాడటంలో భాగంగా 24 గం టలు అప్రమత్తంగా విధులు ని ర్వహిస్తున్న పోలీసు సిబ్బంది కి ఆటంకం కలిగించే వారిపై కఠిన మైన చర్యలు తీసుకుం టామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరిం చారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్ష ణ పోలీసుల ప్రధాన బాధ్యత గా ఉంటూ, విధుల్లో ఉన్న సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడ డం, విధులను అడ్డుకోవడం వంటి చర్యలు అసలు స హిం చబోమని స్పష్టం చేశారు. జి ల్లాలో ఇటీవల నార్నూర్, ఉ ట్నూర్, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధుల్లో చోటుచేసుకున్న మూడు వేర్వేరు ఘటనల్లో పో లీసు విధులకు ఆటంకం కలి గించిన వారిపై కేసులు నమో దు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలకు సంబంధించి మొత్తం ముగ్గురు నిందితు లను అరెస్టు చేసి, న్యాయస్థా నంలో హాజరుపరిచి రిమాం డ్‌కు తరలించినట్లు వెల్లడిం చారు. ఇలాంటి ఘటనలు పు నరావృతం కాకుండా ఉండేం దుకు సంబంధిత పోలీస్ స్టేష న్లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ప్రజలు చట్టాన్ని గౌ రవిస్తూ, పోలీసు సిబ్బందికి స హకరించాలని, ఎలాంటి స మస్యలు తలెత్తినప్పుడు చ ట్టబద్ధ మార్గాలను ఆశ్రయిం చాలని సూచించారు. పోలీ సులపై దాడులు, విధులకు అ డ్డంకులు కలిగించడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని, అ లాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవ ని హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడ టానికి, నేరాలను అరికట్టడా నికి పోలీసులు నిరంతరం కృ షి చేస్తున్నారని, ప్రజల సహ కారం పోలీసులకు అత్యంత అవసరమని ఎస్పీ పేర్కొన్నా రు. ప్రజలు అప్రమత్తంగా ఉం డి, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై సమీప పో లీస్ స్టేషన్‌కు సమాచారం అం దించాలని సూచించారు.





రైల్వే అండర్ బ్రిడ్జి పనులు

# వెంటనే చేపట్టాలి

లేదా ప్రజలకు పాత రోడ్డును తెరిపించాలి

- బిజెపి ఎమ్మెల్యే, ఎంపీ లొం దల రాజకీయాలు మాని ప్రజ ల పక్షాన నిలబడాలి
- ప్రభుత్వం స్పందించకుంటే సొంత నిధులతో లొందనిపూ డ్చుతాం
- ప్రజలకు రాక పోకలని ప్రారం భిస్తాం
- మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పా ర్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రా మన్న



# ఇంటి పెరట్లో గంజాయి సాగు

నిందితుడు అరెస్ట్, రిమాండ్

రెండు గంజాయి మొక్కలు స్వాధీనం

బహిరంగ మార్కెట్లో 5000 వరకు గంజాయి మొక్కల వి లువ

మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్

మావల, మార్చి 23,( ప్రజా జ్యోతి : మావల పోలీస్ స్టేషన్ పరిధి లో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశా రు. విశ్వసనీయ సమాచారం తో ఎస్సై వై. మధుకృష్ణ ఆధ్వ ర్యంలో కొమరం భీమ్ కాలనీ లో తనికి నిర్వహించగా, ఇం టి వెనుక భాగంలో 2 గంజా యి మొక్కలు గుర్తించి స్వాధీ నం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ బహి రంగ మార్కెట్లో సుమారు రూ.5,000/-గా అంచనా. నిందితుడు గేడం జంగు (39), కూలీగా పనిచేస్తూ, మహారా ష్ట్ర నుండి విత్తనాలు తెచ్చు కుని సాగు చేస్తున్నట్లు విచా రణలో వెల్లడైంది. ఇతనిపై గతంలో చోరీ కేసులు నమో దైన నేరస్థుడిగా ఉండడం జరిగిందని తెలిపారు. నింది తునిపై మావల పోలీస్ స్టేషన్ నందు క్రైం నెం.188/2026 కింద ఎన్ డి పిఎస్ చట్టం ప్ర కారం కేసు నమోదు చేసి, నిం దితుడిని న్యాయమూర్తి ఎ దుట హాజరు పరచగా రిమాం డ్‌కు తరలించారు. మాదక ద్రవ్యాల సాగు, వ్యాపారం సమాజానికి హానికరమని, ఇ లాంటి వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని మావల ఎస్‌హెచ్‌ఓ రాహుల్ కాంత్ ఐపీఎస్ తెలిపారు.ఈ కార్య క్రమంలో సీఐ కర్రె స్వామి పాల్గొన్నారు.

# బాధితులకు అండగా పోలీసు వ్యవస్థ

పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల కార్యక్ర మం

జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు

28 ఫిర్యాదుల స్వీకరణ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆ దేశాలు

సమస్యలపై, అసాంఘిక కా ర్యకలాపాలపై8712659973 నెంబర్ కి వాట్సాప్ ద్వారా స మాచారం అందించాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలకు బాధితులకు పోలీసు వ్యవస్థ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు.సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ప్రజా ఫిర్యాదుల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూ లల నుండి వచ్చిన 28 ఫిర్యా దుదారులు స్వయంగా జిల్లా ఎస్పీకి నేరుగా తమ సమస్య లను విన్నవించుకొని పరిష్క రించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజ ల సమస్యలను విన్న జిల్లా ఎ స్పీ వెంటనే సంబంధిత పోలీ సు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి సమస్యలపై బాధ్యతాయుతంగా వ్యవ హ రించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా ప్రజలు సమస్యలపై లే దా అసాంఘిక కార్యకలా పా ల సమాచారాలపై జిల్లా ఎస్పీ చే నేరుగా నిర్వహించబడు తున్న 8712659973 నెంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచా రం అందించాలని తెలిపారు.

# గూడెం గుట్టలో రామనామం

## -భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షలు

**దండేపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గూడెం గుట్ట ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతోంది. శ్రీ సత్యనారాయణ స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ ఆంజనేయస్వామి సన్నిధి భక్తుల రామనామ స్మరణతో మారుమోగింది. సోమవారం ఆలయంలో సుమారు 1245 మంది భక్తులు అత్యంత నిష్ఠతో హనుమాన్ మాలధారణ చేసి దీక్షను స్వీకరించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుని మాలదరణ స్వీకరించారు.. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో సంపత్ అయ్యగారు, రామకృష్ణ అయ్యగారు, సురేష్ అయ్యగారుల ఆధ్వర్యంలో స్వాములు మాలాధారణ స్వీకరించారు. హనుమాన్ చాలీసా పారాయణం, భజనలతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి.

**గోదావరి తీరాన ఆధ్యాత్మిక వాతావరణం:**

అదేవిధంగా, గోదావరి నది సమీపాన ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో కూడా ఆధ్యాత్మిక వేడుకలు అంబరాన్నంటాయి. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పెరంబుదూరి హరీష్ అయ్యాగారు , కుర్మచలం అనిల్ అయ్యగారుల ఆధ్వర్యంలో ఇక్కడ సుమారు 500 మందికి



పైగా స్వాములు మాలధారణ చేసి దీక్షా స్వీకారం చేశారు. "జై శ్రీరామ్.. జై హనుమాన్" అనే నినాదాలతో గోదావరి తీరం పులకించిపోయింది.

**భక్తులకు విస్తృత ఏర్పాట్లు:**

భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థాన అధికారులు, సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. భక్తులకు క్యూ లైన్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, చలువ పందిళ్లు, ప్రసాద వితరణలో లోటుపాట్లు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మాలధారణ చేసిన స్వాములకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# ఆశ్రమ పాఠశాల, ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన హెచ్ ఆర్ సి చైర్ పర్సన్.

**జన్నారం,మార్చ్23(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం రోజున తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సందర్శించారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులను నాణ్యమైన భోజనం అందిస్తున్నారా,నాణ్యమైన విద్యను భోదిస్తున్నారా అని అడిగి తెలుసుకొని,వారి విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మంచి భోజనాన్ని అందించాలని ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అక్కడి నుండి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ని ఆస్పత్రికి రోజు ఎంతమంది రోగులు వస్తున్నారని, సంవత్సరం లో ఎన్ని కాన్పులు అవుతున్నాయని, రోగులకు సరిపడ మందులు అందుబాటులో ఉంచుతున్నార అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అక్కడినుండి అంతముందు ఉదయం 6గంటల సమయంలో కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం డివిజన్ లోని గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసి గిరిజనులకు కనిపిస్తున్న



సౌకర్యాలు విద్య వైద్య సేవలు అభివృద్ధి కార్యక్రమాల అమలు అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని అన్నారు. జన్నారం మండలంలోని ఆదివాసి గిరిజనులు అడవిలో దొరికే వెదురు, తునికాకు, ఇప్పపువ్వు తదితర వాటిపై ఆధారపడి జీవిస్తున్నారని జీవనోపాధిని కల్పిస్తూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్డీవో శ్రీనివాస్ రావు, మంచిర్యాల జిల్లా ఆశ్రమ పాఠశాలల డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, ఏటీడీవో సురేష్, ఎఫ్డివో రామ్మోహన్, ఇంచార్జ్ తహశీల్దార్ నెరేళ్ల రామ్మోహన్,ఎంపీడీఓ ఉమర్ షరీఫ్,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజం,తదితరులు పాల్గొన్నారు

# పేదల వైద్యానికి సీఎం సహాయనిధి తోడ్పాటు

## ఆసిఫాబాద్‌లో చెక్కుల అందజేత

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి (జిఎం=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రసాద్ అన్న క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. బాబాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన దుర్గం పెంటుకు రూ.18,000, తుంపల్లి గ్రామానికి చెందిన ఎ. భీమయ్యకు రూ.50,000 మొత్తాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మసాదే చరణ్ పాల్గొన్నారు. అలాగే మాజీ ఏఎంసి చైర్మన్ మునీర్ భాయ్, ఆసిఫాబాద్ కౌన్సిలర్ రాపర్తి కార్తీక్, తుంపల్లి సర్పంచ్ టేకం ఈశ్వరి కేశవ్, వావుదాం సర్పంచ్ జూగాదిరావు, అంకుసాపూర్ సర్పంచ్ గంగారాం, ఆర్ఎస్ పల్లి సర్పంచ్ కొండా లింగు, మనర్కర్ దీపక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదల వైద్య అవసరాల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు.




# మంచిర్యాల ఐబి చౌరస్తాలో 5వ రోజు మజ్జిగ, చల్లని నీరు పంపిణీ

**మంచిర్యాల, 23,మార్చి (ప్రజా జ్యోతి):** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంచిర్యాల ఐబి చౌరస్తాలో, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన సోమవారం 5వ రోజు మజ్జిగ పంపిణీ మరియు చల్లని నీరు పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా శ్రీమతి & శ్రీ గోలి కిరణ్మయి - తిరుపతి దంపతులు సహకరించగా, వారికి వాసవి క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదనంగా, కార్యక్రమం కోసం గోలి కిరణ్మయి - తిరుపతి దంపతులు పది స్టీల్ గ్లాసులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ కేశెట్టి వంశీకృష్ణ, పి.ఆర్.ఓ పుత్తూరు రమేష్, జోన్ చైర్మన్ ఇరుకుల్ల సూర్యనారాయణ, జిల్లా అధికారి సల్మాస్ ప్రవీణ్ తదితరులు మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు



**జన్నారం,మార్చ్23(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని అంగన్వాడీ 4 కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ మరియు పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ఆధ్వర్యంలో,కిష్టాపూర్ అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ వాసాల నరేష్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణిగా ఉన్న సమయం నుంచి బిడ్డ పుట్టేవరకు టీకాలు ఇవ్వడం, కాన్పు జరిగేంత వరకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్,ఎంపీవో జలెందర్,పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా , సూపర్వైజర్ సంఘ కవిత,పద్మ, ఉప సర్పంచ్ అప్పాల జలపతి,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# హెచ్.ఆర్.సి చైర్పర్సన్ కు వినతి పత్రాలు అందజేత.

**జన్నారం,మార్చ్23(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు మండలానికి చెందిన పలువురు మండలంలో ఉన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.జన్నారం మండల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండలంలో కోతుల బెడద ఎక్కువగా ఉన్నదని,వాటి వల్ల ఎంతోమంది గాయాలపాలయ్యారని,ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరుగుతుందని, ఖానాపూర్ గిరిజన సెగ్మెంట్ పరిధిలోగల ఇంద్రవెల్లి, ఉట్నూర్, జన్నారం, కదం, దస్తురాబాద్ మరియు ఖానాపూర్ మండలాల సరిహద్దు గుండా వెళ్తున్న జాతీయ రహదారులను అనుసంధానపరుస్తూ నూతన జాతీయ రహదారి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని,అటవీశాఖ చెక్ పోస్ట్ ల వద్ద వాహనదారుల నుండి టాక్స్ లు వసూల్ చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఈ కార్యక్రమంలో కోదూరు చంద్రయ్య,కడార్ల నర్సయ్య,ఐలవేని రవి,రాథోడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు చెత్తను తడి-పొడి చెత్త బుట్టల్లో వేయాలి

**మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్**



**( టీఎన్జీవోస్ కాలనీలో శుభ్రత పరిశుభ్రత మంచిర్యాల, 23 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్‌లోని టీఎన్జీవోస్ కాలనీ, శ్రీపాద కాలనీ, వినూత్న కాలనీలలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "పరిశుభ్రత..ఆరోగ్య భద్రత" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ అన్వేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ మాట్లాడుతూ, "ప్రతి పౌరుడు ఇంటి ముందు చెత్తను వేయకుండా తడి-పొడి చెత్త బుట్టల్లో వేసి మున్సిపల్ స్వచ్ఛ కార్మికులకు అందించాలి. ప్రజల సహకారం పరిశుభ్రత సాధనలో అత్యంత ముఖ్యమని" అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కాలనీ, శ్రీపాద కాలనీ ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను జె.సి.బి సహాయంతో తొలగించడం, దోమల సమస్య లేకుండా పరిశుభ్రత నిర్వహించడం, మురికివల్ల చిక్కుకున్న వ్యర్థాలను శుభ్రం చేయడం వంటి పనులు విజయవంతంగా నిర్వహించినట్లు 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ తెలిపారు. "ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మేయర్, డిప్యూటీ మేయర్ ధరణి మధుకర్, సల్ల రమ్య సహకారంతో ప్రధాన రోడ్లను మరింత సుందరంగా మార్చడానికి కృషి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వి.రాములు, కాలనీవాసుల నాయకులు పొన్న మల్లయ్య, గుండేటి యోగేశ్వర్, సునీత, మల్లయ్య, సంజీవరెడ్డి, దామోదర్ రెడ్డి, సునీల్, శ్రీనివాస్, యారింసుందర్, శారద స్వర్ణ, సిజ్జు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఐదు డీఎలను పిఆర్సి 2023 ప్రకారం తక్షణమే ప్రకటించాలి

**మంచిర్యాలలో జిల్లా శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం**




**మంచిర్యాల, 23 మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, మంచిర్యాల జిల్లా శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం జిల్లా కార్యాలయ భవనంలో జిల్లా అధ్యక్షుడు దూసకృష్ణ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి బెజ్జంకి జగన్ కార్యదర్శి నివేదిక సమర్పించగా, ఆర్థిక నివేదిక పొలసాని పాపారావు ప్రవేశపెట్టారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఆరు యూనిట్లచెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం సభ్యులు పాల్గొన్నారు. ఈ సభలో ప్రధానంగా వివిధ సమస్యలపై చర్చ జరిగింది. మరణించిన పెన్షనర్ల ఫ్యునరల్ చార్జెస్, దహన సంస్కారాల రోజునే వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడానికి డీటీవోలు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ద ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులను జిల్లా శాఖ ఘనంగా సన్మానించింది. అదేవిధంగా, జిల్లా నుండి రాష్ట్ర శాఖకు ఎన్నికైన ఏనుగు రామ్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దూసకృష్ణ, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి జగన్, ఆర్థిక కార్యదర్శి పొలసాని పాపారావు, అసోసియేట్ అధ్యక్షులు కే.నాగేశ్వర్, ఉపాధ్యక్షులు బి.సత్యనారాయణ, బి.రాజమౌళి, సంపూర్ణ, కార్యదర్శులు కొండా వైకుంఠం, తిరుపతి, ఎల్.ప్రేమ్ రావు, కే.మల్లయ్య, రాష్ట్ర కౌన్సిలర్ గుండేటి యోగేశ్వర్, లక్షెట్టిపేట, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, దండేపల్లి, జన్నారం యూనిట్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా ఖజానాధికారి కార్యాలయంలో హైదరాబాద్ నుండి వచ్చిన రాష్ట్ర సంయుక్త సంచాలకులు జిల్లా ఖజానాధికారి గారిని కలసి విశ్రాంత ఉద్యోగుల వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం నిర్వహించారు. ముఖ్యంగా, పెన్షనర్లు, మాజీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, డీఏ, ఫ్యునరల్ చార్జెస్, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బిల్లులపై అధికారులకు ప్రత్యక్ష ప్రాతినిధ్యం సమర్పించడం ద్వారా సమస్యలకు తక్షణ పరిష్కారం తీసుకోవాలని విజ్ఞాపనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అన్ని యూనిట్ల నేతలు, అధికారులు, పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులను ఘనంగా సన్మానించడం, రాష్ట్ర శ్రేణుల వందనం, మరియు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై విజ్ఞాపన పత్రాల సమర్పణ ఈ సమావేశం ప్రధానాంశాలు అయ్యాయి.

# బెండర గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బెండర గ్రామంలో నిధులతో రూ. 3 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ శుభారంభాన్ని గ్రామ సర్పంచ్ భాగ్యశ్రీ కొబ్బరికాయ కొట్టి చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురునులే నారాయణ కార్యక్రమంలో పాల్గొని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసిస్తూ, మెరుగైన రహదారి సౌకర్యం గ్రామస్తులకు ఎంతో అవసరం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు గుర్నులే మెంగజి, సీనియర్ నాయకులు పందిరిలా గుండయ్య, ఘనర్గావ్ సర్పంచ్ భీమ్ రావ్, కొట్నాక, బాంబారా సర్పంచ్ బెండరే కృష్ణాజి, ఉపసర్పంచ్‌లు జీవన్, నాగ భూషన్, సమెల సర్పంచ్ సంతోష్, సోనాపూర్ కృష్ణ, సెల్వాట్కర్ పెట్టు, ఉష, పండు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభమైనందున గ్రామంలో రాకపోకలు సులభతరం అయ్యే అవకాశం ఉందని ఆనందం వ్యక్తం చేశారు.




# అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన.

**జన్నారం,మార్చ్23(ప్రజాజ్యోతి):** ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం రోజున మండల ఫైర్ అధికారి శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ హాస్పిటల్ నందు డాక్టర్ మరియు వైద్య సిబ్బందికి ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అగ్నిమాపక సాధనాలు వినియోగించే విధానం మరియు ఆసుపత్రులలో ఎక్కువగా విద్యుత్ అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని కావున సిబ్బంది రాత్రివేళల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సతీష్, వినోద్, ప్రశాంత్, కళ్యాణ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలి: ఎస్పీ

**ప్రజావాణి కార్యక్రమంలో 13 ఫిర్యాదుల స్వీకరణ**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 23 ప్రజా జ్యోతి :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆమె శ్రద్ధగా విని, వాటిని చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 13 ఫిర్యాదులు నమోదయ్యాయి. సమస్యల పరిష్కారానికి సంబంధించి డీఎస్పీ, ఏఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్లతో ఎస్పీ నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యల స్థితిగతులు తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా స్వయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ, శాంతి భద్రతలను కాపాడుతూ వారి సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ పిలుపునిచ్చారు.



# క్రీడల ద్వారా కార్మికుల మధ్య ఆత్మీయత, స్నేహభావం మరింత బలపడుతుంది



**మంచిర్యాల, 22,మార్చి (ప్రజా జ్యోతి):** క్రీడల ద్వారా కార్మికుల మధ్య ఆత్మీయత, స్నేహభావం మరింత బలపడుతుందని ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే-1ఏ గని కార్మికుల వన్‌డే క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఐకే-1ఏ గని కార్మికులు, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌ను పిట్ కార్యదర్శి ఇ. భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జెట్టి శంకర్రావు టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడలు కార్మికులకు ఉత్తేజాన్ని అందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాల నుంచి యువ కార్మిక క్రీడాకారులు పాల్గొనేలా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో బెల్లంపల్లి రీజియన్ నుంచి సింగరేణి స్థాయి వరకు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల ద్వారా కార్మిక క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి మాత్రమే కాకుండా కోల్ ఇండియా స్థాయి పోటీల్లోనూ రాణించే అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. అనంతరం జెట్టి శంకర్రావు స్వయంగా బ్యాటింగ్ చేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. టోర్నమెంట్‌లో ఐకే-1ఏ గని నాలుగు షిఫ్ట్‌లకు చెందిన జట్లు నాకౌట్ పద్ధతిలో పోటీపడ్డాయి. పోటీల నిర్వహణలో ఐఎన్‌టీయూసీ యూత్ విభాగం కన్వీనర్ వి. ప్రవీణ్, ఆర్‌కే-7 పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ కీలక పాత్ర పోషించారు. దఈ రోజు జరిగిన పోటీలలో ఏ- రిలే జట్టు విజేతగా, డి- రిలే జట్టు రన్నరప్‌గా నిలిచాయి. విజేతలకు అతిథులు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు ఏ. రవీందర్ రెడ్డి, పిట్ కార్యదర్శి ఇ. భీమయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి టి. రామకృష్ణ, షిఫ్ట్ పిట్ కార్యదర్శి పి. రవి, బి. మల్లేష్, అశోక్, సహదానందం, బి. సారవణ్, లింగముస్తి, భూమేష్, శ్రీకాంత్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



**మంచిర్యాల, మార్చి 23: ప్రజా జ్యోతి :** నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జైపూర్ మండలంలోని గోపాల్పూర్, వేలాల,కిష్టాపూర్ రుమ్మిపూర్, కుందారం, బెజ్జాల,ఎల్కంటీ, నర్సింగాపూర్, షెట్‌పల్లి, టేకుమట్ల గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ, తమ భూములకు గతంలో ఎకరానికి రూ. 20.80 లక్షలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, కేవలం రూ. 18 లక్షల వరకు మాత్రమే చెల్లించారని తెలిపారు. మిగిలిన పరిహారాన్ని వెంటనే చెల్లించాలని కలెక్టర్‌ను కోరారు. వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ, పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుందిల్ల మల్లేష్,కె. రాం రెడ్డి, బుర్ర భూమయ్య గౌడ్,జాడి రాజారాం,జాడి రాజసమయ్య,వనపర్తి రాజయ్య,లింగయ్య, తిరుపతి, సడవలయ్య, సతీష్,రాయమల్లు పాల్గొన్నారు.

# మంచిర్యాల: బిజెపి నేత రఘునాథ్ వెరబెల్లి గృహ నిర్బంధం

**మంచిర్యాల, 23, మార్చి ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన అసెంబ్లీ సమావేశం నేద్యంద్యంలో మంచిర్యాలలో ఉద్రిక్తత నెలకొంది. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్‌ను పోలీసులు ముందుగా మంచిర్యాలలో ఆయనను గృహ నిర్బంధం చేశారు. సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బిజెపి చేపట్టిన ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని, గ్యారంటీల అమలు కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలి.డిటీడీవో రమాదేవి

**జన్నారం,మార్చ్23(ప్రజాజ్యోతి) :** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచిర్యాల జిల్లా డిటీడీవో రమాదేవి విద్యార్తులకు సూచించారు. సోమవారం రోజున జన్నారం మండలంలోని కవ్వాల్ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఏసీఎంవో సురేష్ తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నాణ్యమైన విద్యను,భోజనాన్ని అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ఉపాధ్యాయ బృందానికి తగిన సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ రామస్వామి, కాంతారావు, భగవంతరావు,మనోజ్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతుకు పిలుపు

**జైపూర్:మార్చి 23: ప్రజా జ్యోతి :** ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న నిర్వహించనున్న బ్లూ-బ్లాక్-గ్రీన్ షర్ట్స్ కవాతు, భారీ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు సుందిళ్ల సతీష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయింపు,ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, అలాగే ముస్లింలు మరియు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఉద్యమకారుల సంఘం చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 14 సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్బాగ్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ప్రారంభమై,ట్యాంక్‌బండ్ వద్ద 125 అడుగుల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మందితో భారీ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. కావున మంచిర్యాల జిల్లా నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంతోష్,సాయి కుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరిగితే సహించం: మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని పలు ప్రైవేట్ పత్తి, కందుల కొనుగోలు కేంద్రాల్లో సోమవారం ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జక్కయ్య, మారుతి పటేల్, మోర్లే విశ్వనాథ్‌లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో పత్తి, కందుల తూకం, తేమ శాతం కొలతలను జాగ్రత్తగా పరిశీలించారు. అనంతరం రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికిచ్చే ధరలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. చైర్మన్ మంగ మాట్లాడుతూ, "రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) దక్కేలా చూడటం మా లక్ష్యం. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధర ఇచ్చి రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి తూకం కొలత పారదర్శకంగా జరగాలి. తూకంలో మోసం చేసిన మిల్లుల యజమానుల లైసెన్సులు రద్దు చేయబడతాయి. రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కూడా కేంద్రాల్లో అందించాలి" అని పేర్కొన్నారు. రైతులు దళారుల వద్ద మోసపోకుండా, నిబంధనల ప్రకారం తమ పంటను ఆరబోసి కేంద్రాలకు తీసుకురావాలని చైర్మన్ సూచించారు. కందుల మీస్రా ప్రస్తుతం ₹8,000/క్వింటల్, అందుకు తగ్గకుండా విక్రయించమని రైతులకు చెప్పారు.



# బిట్సెల్ & జీవీకే బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత జాబ్ మేళ.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 23 మార్చి (ప్రజా జ్యోతి):** పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంచిర్యాల నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల ఆవరణలో జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల సంచార వాహనంను సోమవారం పశు వైద్యాధికారి యాకుబ్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం కోసం ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేస్తోందని, మార్చి 10 నుంచి ఏప్రిల్ 9 వరకు 8వ విడత కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ ఫారాల్లో గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాల్సినదని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క హత్యపై పెద్ద ధర్నా, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు డిమాండ్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం కొండపెల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్కపై జరిగిన ఘోర హత్యపై ఆదివాసీ హక్కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకుల నేతృత్వంలో పెద్ద ధర్నా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించబడింది. ఉద్దేశం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయించి బాధితురాలి కుటుంబాన్ని ఆదుకోవడం. నేతల ప్రకారం, ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల ఆదివాసీ మహిళలపై కులన్మాద దాడులు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ రవాణా వంటి ఘటనలు పెరుగుతున్నాయి. వీటికి ప్రభావితులైన సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఈ నేపథ్యంలో, ఈ సంఘటనపై కచ్చితమైన దర్యాప్తు మరియు నిందితులకు కఠిన శిక్ష విధించాల్సిన అవసరం ఉంది. ఘటనా వివరాల ప్రకారం, 15-03-2025 నాడు కెల్కారి జలపతి అనే ఆదివాసేతరుడు ప్రేమ పేరుతో ఆత్రం సమ్మక్కను మోసం చేసి, గర్భవతిగా చేసిన తర్వాత అత్యంత పాశవికంగా హత్య చేశాడు. డిమాండ్లలో నిందితుడిని తక్షణం అరెస్ట్ చేసి, యస్సీ-యస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని కోరారు. ధర్నాలో బుర్స పోచయ్య, సోయం చిన్నయ్య, తలండి మధుకర్, పిట్టల రామస్వామి, నీరటి రాజన్న, కోట ఆనంద్, గేడం టీకానంద్, దుర్గం దినకర్, త్రివేణి, కొరంగ మాల శ్రీ, జే రాజేందర్, కృష్ణమాచారి, గుడిసెల కార్తీక్, నైతం రాజు, తిరుపతి, ఆత్రం లాలయ్య, మరియు పెద్ద సంఖ్యలో గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు.



**మందమర్రి, మార్చి 23(ప్రజాజ్యోతి ):** "నేడు అమరవీరులను స్మరిస్తు వారికి నివాళులు అర్పిస్తే సరిపోదని విప్లవ వీరుల సంకల్పం, వారి పోరాట స్ఫూర్తిని గుండెల నిండా నింపుకుని భావితరాలకు బాటగా నిలవాలని భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం అధ్యక్షుడు అక్బర్ ఖాన్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ తదితరులు కలిసి రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ ఆజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ తదితర త్యాగధనుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అనేది కేవలం నినాదం కాదని అది భగత్ సింగ్ ఆత్మ స్వరం అని పేర్కొన్నారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ జీవితం యువతకు మార్గదర్శకమని తెలిపారు. భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం గత దశాబ్దంనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర రక్తదానం, వైద్య శిబిరాలు, అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50 వేలకుపైగా నోట్ పుస్తకాల పంపిణీ, పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం, వేసవిలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటుందని తెలిపారు. అలాగే ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారని, ఓటు హక్కుపై 5 లక్షల కరపత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టి సామాజిక స్పృహ పెంపొందించడంలో ముందంజలో ఉందన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టీ న్యూస్ రాజు, వి.6 శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జే చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు ఉత్సవాలకు జిల్లా నుంచి బస్సుల్లో రైతులు

**జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ**

**మంచిర్యాల, 23,మార్చి (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామంలో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలు, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాలకు మంచిర్యాల జిల్లా నుంచి రెండు బస్సుల్లో రైతులు , అధికారులు హాజరు అయ్యారని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయం నుంచి ఒక బస్సును ఆత్మ చైర్మన్ ఎస్. మురళి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏడీఏ గోపి, రెగ్యులర్ ఏడీఏ కృష్ణ, బెల్లంపల్లి వ్యవసాయ అధికారి, మంచిర్యాల ఏడీఏ సిబ్బంది, చెన్నూర్, భీమిని డివిజన్‌లకు చెందిన అధికారులు పాల్గొన్నారని, అలాగే మంచిర్యాల డివిజన్ పరిధిలోని దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్, జన్నారం మండలాలకు చెందిన రైతులతో కలిసి లక్సెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి మరో బస్సు బయలుదేరి పాల్గొన్నాతులు తెలిపారు. ఈ రెండు బస్సుల ద్వారా సుమారు వందమంది రైతులు నర్మేట గ్రామానికి తరలివెళ్లి కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. రైతు ఉత్సవాలు, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు భరోసా నిధుల విడుదల వంటి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.సభను విజయవంతం చేసినందుకు రైతులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు భరోసా నిధులు విడుదల- రైతు కళ్ళల్లో ఆనందం

**మంచిర్యాల, 23 మార్చి (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతు భరోసా - యాసంగి 2025-26 సంవత్సరానికి నిధులు కింద సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వారి ఖాతాలో పడడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కల్పించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రైతు భరోసా నిధుల పంపిణీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదిలాబాద్:లో 1 లక్ష 59 వేల 655 మంది రైతులకు 92. 76 కోట్లు రైతు భరోసా కింద ఒక ఎకరం ఉన్న రైతులకు వారి ఖాతాలో జమ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అదేవిధంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్: లో 1 లక్ష 32 వేల 854 మందికి 74.05 కోట్లు, మంచిర్యాల జిల్లాలో 1 లక్ష 52 వేల 001 మంది రైతులకు 76.91 కోట్లు, నిర్మల్: లో 1 లక్ష ,86 వేల 817 మంది లబ్ధారులకు 99.32 కోట్లను విడుదల చేశారు. రైతుల కోసం విడుదలైన ఈ నిధులు వారి దైనందిన ఖర్చులు, సాగు అవసరాలు, విత్తనాలు, పంటల రక్షణ వంటి ఖర్చులను తీర్చడానికి ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. రైతుల కళ్ళల్లో ఈ నిధుల విడుదలతో హర్షం విక్రమ్ అయింది.



# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన



**రామకృష్ణాపూర్,మార్చి 23 (ప్రజా జ్యోతి):** సామ్రాజ్యవాదానికి గట్టి సవాల్ విసిరిన అమరజీవులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలు ఘనంగా నివాళులు అర్పించాయి. ఈ సందర్భంగా ఆర్.కె 4 గడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు.ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం నశించాలి అనే నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. 1931 మార్చి 23న కేవలం 23 ఏళ్ల వయసులోనే ఉరిశిక్షను వీరోచితంగా స్వీకరించిన భగత్ సింగ్ దేశ యువతకు శాశ్వత స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు, చూపిన ధైర్యం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. భగత్ సింగ్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి యువత ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో సమన్వయం కీలకం: సుగుణక్క

**సుగుణక్క-అటవీ అధికారి సమావేశం, ఇసుక సడలింపు అంశం చర్చ**

**పేదల గృహ నిర్మాణానికి అటవీ శాఖ సహకారం కావాలి**

**మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయం వేగవంతం చేయాలి**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 23 ప్రజా జ్యోతి :** జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ ను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె ఆయనకు శాలువాతో సన్మానించింది. ఈ సందర్భంలో ప్రజాసంబంధిత పలు అంశాలపై చర్చ జరిగింది. ఆత్రం సుగుణక్క ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను అటవీ శాఖ పరిధిలోని వాగుల నుంచి తీసుకురావడంలో కొంత సడలింపు ఇవ్వాలని కోరారు. అలాగే, పేదల గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో అటవీ శాఖ సక్రమంగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలు అటవీ ఉత్పత్తులను సేకరించడంలో ఎలాంటి అడ్డంకులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పోడు భూములకు అటవీ హక్కు పత్రాల మంజూరీ ప్రక్రియను వేగవంతం చేయాలని, మారుమూల గిరిజన గూడాలకు రహదారి సదుపాయాలు కల్పించడంలో అటవీ శాఖ సహకారం అందించాలని కూడా కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల మధ్య సమన్వయంతో పని చేయాలని సుగుణక్క అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఇందిర బాయి, సుజాయిత్ ఖాన్, కొట్నాక్ గణపతి, రాంచందర్, జగన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేయాలి, గంజాయి, డ్రగ్స్ అరికట్టాలి

**మార్చి 23, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజాజ్యోతి :** స్వతంత్ర భారతం కోసం తన చిన్న వయసులోనే ప్రాణాలను కోల్పోయిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వారోత్సవాలను పురస్కరించు కొని భగత్ సింగ్ లాంటి పోరాటయోధుల చరిత్రను పాఠ్యపుస్తకాలో చేర్పించి నేటి విద్యార్థి యువకులకు అందించా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు.ఆ రోజు స్వతంత్ర భారతం కోసం పోరాడి తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ లు వారిని నేటి విద్యార్థి యువకులు ఆదర్శం తీసుకొని హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ దేశంలో కులం మతం పేరుతో ఆర్ఎస్ఎస్ బిజెపి మతకిచ్చులు పెడుతూ ప్రజలను విచ్చినం చేసే ప్రయత్నం చేస్తుంది, దాన్ని తిప్పి కొట్టడానికి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ అహర్నిశలు పోరాటం చేస్తుంది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని అన్నారు.కేంద్రము జాతీయ నూతన విద్య విధానాన్ని అమలు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తుంది తద్వారా విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నా యని అన్నారు.యువత వాటికి బానిసై తమ కుటుంబాలను రోడ్డు రోడ్డుపై పెట్టుకుంటున్నారని అన్నారు. ఈ ప్రభుత్వాలు స్పందించి గంజాయి డ్రగ్స్ ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రపంచంలో సామ్రాజ్యవాదమైన అమెరికా దేశం అభివృద్ధి చెందిన దేశాలపై దాడులు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి అవసరం ఉందని అన్నారు. యుద్ధాలు చేయడం వల్ల ప్రజలకు నష్టాన్ని తప్ప లాభాలు ఏమి ఉండవని సూచించారు. కాబట్టి వెంటనే యుద్ధాన్ని ఆపాలని కోరారు.ఈరోజు భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా పోస్టర్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టికానంద్, డివైఎఫ్ఐ జిల్లా కోశాధికారి దుర్గం రాజ్ కుమార్,హరీష్,మధుకర్, శ్రావణ్, ప్రవీణ్ కుమార్, కార్తీక్, విద్యార్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.





# బార్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా గోవింద రావు ఎన్నిక.

**లక్షెట్టిపేట, మార్చి 23(ప్రజాజ్యోతి):** బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా గూడూరి గోవిందా రావు, వేల్పుల సత్యంలు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి గడికొప్పుల కిరణ్ కుమార్ సోమవారం సాయంత్రం తెలిపారు. అధ్యక్ష పదవికి గోవిందా రావు, వొజ్జల నళినికాంత్ లు పోటీ చేయగా, గోవిందా రావు విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సత్యంతో పాటు పలు పదవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పద్మ, కోశాధికారిగా నగురు రవీందర్, సంయుక్త కార్యదర్శిగా మేదరి పాల్సన్, ఈ సీ మెంబర్లుగా చెల్ల గణేష్, షారుక్ రూమన్, రహమాతుల్లా ఎన్నికయ్యారు. క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా బానోత్ సంతోష్, మహిళ ప్రతినిధిగా సజని, ఈ సీ మహిళ మెంబర్ గా వినీతను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ గెలుపుకు సహకరించిన న్యాయవాదులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదములు తెలిపారు.

# లాహు కుమార్ డిసిసి అధ్యక్షురాలి వద్ద గ్రామ అభివృద్ధి నిధుల కొరకు వినతి



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడి మండలం ఖమన గ్రామ మౌలిక సౌకర్యాల అభివృద్ధికి గ్రామ ఉప సర్పంచ్ లాహు కుమార్ డిసిసి అధ్యక్షురాలు సుగుణక్క ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లాహు కుమార్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక సౌకర్యాల కోసం నిధుల అవసరాన్ని వివరించారు. ఆయన అభ్యర్థనను జాగ్రత్తగా పరిశీలించిన డిసిసి అధ్యక్షురాలు సుగుణక్క, సమస్యలను సానుకూలంగా పరిగణిస్తూ, వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు ఈ అభివృద్ధి చర్యలపై సానుకూలంగా స్పందిస్తూ, నేరుగా గ్రామ సమస్యలపై శ్రద్ధ చూపిస్తున్న ఉప సర్పంచ్ ను అభినందించారు.

# ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ధర్నా

**ఆసిఫాబాద్ టౌన్ మర్చి 23 ప్రజా జ్యోతి :** కొమురం భీం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పెద్ద ధర్నా నిర్వహించబడింది. యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్ త్రివేణి మాట్లాడుతూ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీ ఉద్యోగుల వేతనం రూ.18,000/-కు పెంపు చేయాలని, ఐసిడిఎస్ కోసం నిధులు పెంచాలని, కేంద్రం తెచ్చిన ఎన్ఐపి-2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అత్యంత కీలకంగా, 2026 ఎడ్యుకేషన్ పాలసీ సవరణ, ప్రీ-ప్రైమరీ విద్య అంగన్వాడీ కేంద్రాల్లో కొనసాగించాలి, మే నెలలో టీచర్స్, హెల్పర్స్ సెలవులు ఎలాంటి ఆటంకం లేకుండా అమలు చేయాలి అని గుర్తుచేశారు. అలాగే ఖాళీ పోస్టులు భర్తీ, సమ్మె వేతనాలు, మినీ టీచర్స్ ఎరియర్స్, పిఆర్సి వేతనాలు వెంటనే చెల్లించాలన్న డిమాండ్లను చేశారు. సుమారు 70,000 మంది అంగన్వాడీ ఉద్యోగులు పేదవర్గాల పిల్లలకు సేవలందిస్తున్నారని, ఇవాళ చేపట్టిన ధర్నా విజయవంతం అయ్యిందని యూనియన్ అధికారులు తెలిపారు.

## పెంబి హరిహర ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే :వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్( పెంబి) మార్చ్ 22 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గం లోని గిరిజన మండల కేంద్రమైన పెంబి లో గల పరిహార ఆలయ ఉత్సవాల్లో ఆదివారం మధ్యాహ్నం శాసనసభ్యుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జుపటేల్ పాల్గొన్నారు శనివారం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలకు వేద పండితులు చక్రపాణి నరసింహా మూర్తి ఆలయ అర్చకులు సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులచే ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి హరిహర క్షేత్ర స్వాముల ఆశీర్వాదాలు అందించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ధర్మకర్తలు సల్ల పెద్ద రామేశ్వర్ రెడ్డి గన్నారపు సురేష్ ఆమెడ కిషన్ తదితర సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హరిహరులైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర శివ పార్వతుల కరుణాకటాక్షాలతో నియోజకవర్గం శాంతి సౌభాగ్యాలతో మెలగాలని ఈ సందర్భంగా అన్నారు ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెంబి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మల్లేపల్లి సత్యనారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నల్ రెడ్డి దేవేందర్ రెడ్డి పుప్పాల శంకర్ గుడిసె రమేష్ యాదవ్ ఖానాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికేని దయాకర్ తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఈస్గాం శాంతినికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ

**విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలలి**

**అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ కె.హరిత**



**మార్చ్ 23, సిర్పూర్(టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి :** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం కాగజ్ నగర్ మండలం ఈజ్ గాం గ్రామంలో శాంతినికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై ఆమె సవివరంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించారా, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి ప్రాథమిక వసతులు సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో డ్యూటీ నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా, ధైర్యంగా పరీక్షలు రాయాలని ప్రోత్సహించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి అంతరాయాలు లేకుండా పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షలను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం జంబుగా నుండి పెద్ద బండ రహదారి మధ్యలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన వంతెన పనులను పరిశీలించి వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులు త్వరగా పూర్తిచేసి వంతెనను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి



**-ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "బడాయిలు చాలించు - బకాయిలు చెల్లించు" అంటూ రాసి ఉన్న ప్లేకార్డును ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఫీజులు రాక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యా సంస్థల నిర్వహణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాటలు చెప్పడం మానేసి, తక్షణమే నిధులు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## వేంపల్లి టింబర్ డిపోలో మంగళవారం కలప అమ్మక టెండర్ నిర్వహణ

**ఆసిఫాబాద్ డీఎఫ్ఓ సిసి మొహమ్మద్ ఇసాక్**



**మార్చ్ 23, సిర్పూర్(టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్(టి)మండలం,కేంద్రం లోని వేంపల్లి గ్రామ పరిధిలోని టింబర్ డిపోలో 24.03.2026 (మంగళవారం) ఉదయం 11.00 గంటలకు కలప అమ్మక కార్య క్రమం నిర్వహించబడనున్నట్లు అటవీ శాఖ కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా (డీఎఫ్ఓ)సిసి మొహమ్మద్ ఇసాక్ ప్రకటనలో తెలియజేశారు. ఈకలప టెండర్ అమ్మకాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ తిబ్రేవాల్, కగజ్నగర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి ఏసిఎఫ్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం ఈ అమ్మకం పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన కలప వ్యాపారులు అదేవిధంగా వినియోగదారులు కలప అమ్మక నిర్వహణ టెండర్ లో పాల్గొన వచ్చని అన్నారు. పాల్గొనే వారు ముందుగా నిర్ణయించిన షరతులు,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలప రకాలు,పరిమాణం,వేలం విధానం, రిజిస్ట్రేషన్ వివరాల కోసం ఆసక్తి గల వారు వేంపల్లి టింబర్ డిపో కార్యాలయానికి వచ్చి అటవీ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. అటవీ సంపదను సుస్థిరంగా వినియోగించడమే లక్ష్యంగా ఈ కలప అమ్మకాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని అటవీ శాఖ అధికారులు కోరారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల మార్పిడి సైలెన్సర్లకు ఇక చెక్

**జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల,**

**ఖానాపూర్ మార్చి 23( ప్రజా జ్యోతి) :** జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల, ఆదేశాల మేరకు కు సోమవారం సాయంత్రం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్.హెచ్.ఓ లు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మోటార్ సైకిళ్ల నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన మాడిఫైడ్ సైలెన్సర్లు పై దృష్టి సారించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ అధిక శబ్ద కాలుష్యం కలిగిస్తున్న మోటార్ సైకిళ్లను గుర్తించి, ఆయా వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించడం వలన ప్రజలకు శబ్ద కాలుష్యంతో ఇబ్బందులు కలుగుతాయని, ఇది చట్టపరంగా శిక్షార్హమని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు చేపట్టి, స్టేషన్ వారీగా మార్పిడి సైలెన్సర్లు ఉన్న వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేసి, చట్టపరంగా జరిమానాలు విధించారు. అంతట ప్రత్యేక తనిఖీలు ఏర్పాటు చేస్తాం ఎస్పీ జానకీ జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని, ప్రజల భద్రత మరియు ప్రశాంత వాతావరణం కోసం నిర్మల్ పోలీసులు ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో జిల్లాలోని అన్ని స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు పాల్గొన్నారు.



# బాసర ట్రిబుల్ ఐటీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి, విద్యార్థుల పేరెంట్స్ మొర

**ఖానాపూర్ మార్చ్ 23 (ప్రజా జ్యోతి ):** చదువుల తల్లి జ్ఞాన సరస్వతి ఒడిలోని బాసర పుణ్యక్షేత్ర ప్రాంతంలో గల ఏకైక విద్య సంస్థ ఐఐటి లో ఏం జరుగుతుంది ఇప్పటికి అంతు పట్టడం లేదు ప్రతి విద్యా సంవత్సరంలోనూ ఏదో ఒక రకంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం తో పాటు అనారోగ్యంతో చనిపోవడం అనేది జరగడం ప్రతియటా పరిపాటుగా మారింది దీనికి బాధ్యులు ఎవరు?బాధ్యత ఎవరిది?అన్నది గత దశాబ్దాలుగా ప్రశ్నార్థకంగానే మిగులుతూ వస్తోంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత నిర్మల్ జిల్లా పరిధిలోకి వచ్చే బాసర ట్రిబుల్ ఐటీ విద్యాసంస్థ వివిధ కోర్సులకు చెందిన విద్యార్థులు సుమారు 5వెల నుండి 6 వేల వరకు మెరిట్ ప్రతి పాదికన వచ్చే విద్యార్థులు మాత్రమే చదువుతుంటారు వారిని సున్నితంగా మెంటల్ చేయకపోవడం వల్లనే చిన్నారి హృదయాలు బలవంతపు చావులకు చితికి పోతున్నాయి అన్న విమర్శ ఉంది ట్రిబుల్ దఐటీ లో పాలక వర్గాలు భోజన ఇతరత్రా మెయింటెనెన్స్ ప్రైవేట్ పరంగా నడుస్తుందన్న విమర్శ ఉంది సు విశాలమైన వాతావరణం లో నెలకొల్పిన ట్రిబుల్ ఐటీలో రక్షణ పరంగా లోపం ఉందని పాలనాపరంగా పాలకవర్గం నిర్లక్ష్యం ఉందని విద్యార్థుల పేరెంట్స్ గత అనేక సంవత్సరాలుగా ఫిర్యాదులు చేసిన రోజులున్నాయి నిర్మల్ జిల్లాలో రెండు పర్యాయాలు మంత్రి పదవులు నిర్వహించిన ట్రిబుల్ ఐటీ ఆలనా పాలన పట్టించుకోలేదని విమర్శ ఉంది ఏం జరిగినా అడిగే వారు లేదన్న ధోరణిలో వ్యవహారం నడిచేది అన్న విమర్శ ఉంది ప్రస్తుతం విద్యార్థులు ధర్నా నిరసన కార్యక్రమాలు చేయడం సెలవులు మొట్టమొదటిసారిగా ప్రకటించడంతో సమస్య జట్లమైందని విద్యార్థుల పేరెంట్స్ తో పాటు బయట ప్రాంతాలకు బహిర్గతమైంది ఇప్పటికైనా విద్యార్థుల సౌకర్యాలతో పాటు భోజన విద్యా బోధన పట్ల క్షుణ్ణంగా జరిపించి ఆదుకోవాల్సిన బాధ్యత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలపై,ప్రభుత్వ పాలన పరంగా జిల్లా కలెక్టర్ శాంతిభద్రత ల పరంగా ఎస్పీలను బాసర



ట్రిబుల్ ఐటీ పేరెంట్స్ కోరుతున్నారు

**-అసెంబ్లీ అనంతరం చర్యలు తీసుకుంటాం**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి హైదరాబాదులో బాసర ట్రిబుల్ ఐటీ బిసి ప్రొఫెసర్ గోవర్ధన్ దర్శన్ లతో విద్యార్థులు సహనం కోల్పోయి నిరసన తెలిపేందుకు దారి తీసిన సమస్య పట్ల సమీక్షించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, కేవలం ఆవేశంతో ఆందోళనలు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు. సమస్యలు ఏవైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్యాంపస్‌లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని వీసీని మంత్రి ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ట్రిపుల్ ఐటిని సందర్శించి, విద్యార్థులతో చర్చిస్తానని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

# డిజిటలైజ్ పద్ధతిలో ఫిర్యా దుల స్వీకరణ

**ఉట్నూర్,మార్చి 23, (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను డిజిట లై జ్ చేయడం జరిగిందని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నా రు. సోమవారం ఉట్నూర్ ఐటి డిఏ కార్యాలయంలో ఫిర్యాదు ల స్వీకరణ వ్యవస్థను పూర్తి గా డిజిట లైజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజల సమస్య లను సులభంగా పర్యవేక్షించ డానికి, పరిష్కరించడానికి వీ లుగా ఫిర్యాదుల స్వీకరణ వ్య వస్థను పూర్తిగా డిజిటలైజ్ చే యడం జరిగిందని తెలిపారు. ఐ టి డి ఎ పల్స్ వేదిక క్రింద ఇకపై వచ్చే ఫిర్యాదులను నూ తన వ్యవస్థలు నమోదు చే యడం జరుగుతుందని, త ద్వారా ఫిర్యాదుల పురోగతిని పర్యవేక్షించే అవకాశం కలుగు తుందని, ప్రజలు సమర్పించి న ఫిర్యాదుల పట్ల ప్రతి అధి కారి జవాబుదారీగా ఉండేలా చేస్తుందని తెలిపారు. ప్రతి ఫి ర్యాదును నిరంతరం పర్యవే క్షించడం, పరిష్కారానికి అ త్యంత కీలక సోపాన మని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల స్థితిని తెలుసు కో వడంలో నూతన డిజిటల్ వ్య వస్థ ప్రజలకు, అధికారులకు ఎంతగానో సహాయ పడు తుందని తెలిపారు. ప్రతి ఫి ర్యాదుదారునికి ఒక 'ఎలక్ట్రా నిక్ ఫిర్యాదు కార్డు' జారీ చే యబడుతుందని, ఈ కార్డుపై ఉండే క్యూ.ఆర్. కోడ్‌ను స్కా న్ చేయడం ద్వారా సంబంధి త వ్యక్తి తన ఫిర్యాదు ప్రస్తుత స్థితిని నేరుగా తెలుసు కోవ చ్చని తెలిపారు. త్వరలోనే ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా (ఎ.ఐ. సహా యంతో), రాబోయే రోజులలో ప్రజలకు అందుబాటులోకి రా నున్న ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కూడా సమర్పించే వెసులు బా టు కలుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని తమ స మస్యలను పరిష్కరించు కో వాలని తెలిపారు.







# నేడు అడెల్లి పోచమ్మ ఆలయ ఉండి లెక్కింపు

**సారంగాపూర్, మర్చి 23,ప్రజా జ్యోతి :** మండలంలోని ప్రసిద్ధి గాంచిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు ఉదయం 10:00 గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహించబడుతుందని ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్, కార్యనిర్వాహణాధికారి (ఈఓ) భూమయ్య తెలిపారు.

# పంచాయతీ సమస్యల పట్ల స్పందించాలి ఎంపీడీవో రమాకాంత్



**ఖానాపూర్ మార్చి 23 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని గ్రామపంచాయతీ ఉపసర్పంచుల వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ తరగతులు సోమవారం నుంచి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు మండలానికి చెందిన వార్డు సభ్యులు ఉపసర్పంచ్ అంతా పాల్గొన్న సభను ఉద్దేశించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని స్పందించి గ్రామాల్లో పారిశుభ్రతతో పాటు మురికి కాలువలు మంచినీటి సౌకర్యాలను సమకూర్చే బాధ్యత తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**నేరడిగొండ మార్చి 23 (ప్రజా జ్యోతి ):** పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో వాగ్దారి గ్రామంలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి (ఎఫ్ఎండీ) నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. వాగ్దారి సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, టీకా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ, "పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందుస్తు జాగ్రత్తగా ఈ టీకాలు వేయించడం చాలా ముఖ్యం. ఈ వ్యాధి సోకితే పశు వులు తీవ్ర అనారోగ్యానికి గురవుతాయి మరియు పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే టీకా వేయడం ఉత్తమం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ సిబ్బంది. విస్తరణ అధికారి వెంకన్న, అసిస్టెంట్ శివ, గోపాలమిత్ర కూన సురేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గృహ వినియోగ గ్యాస్ ను వా ణిజ్య అవసరాలకు వినియో గించవద్దు

**జిల్లా వ్యాప్తంగా నేటినుండి 8 బృందాలచే ఆకస్మిక తనిఖీలు**

**హోటల్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు ఇతర వ్యాపార సంస్థ లు వాణిజ్య గ్యాస్ ను ఉప యోగించాలి**

**గృహ వినియోగ గ్యాస్ వాణి జ్య అవసరాలకు ఉపయోగిస్తే ప్రమాదాలు సంభవించే అవ కాశాలు ఎక్కువ**

**నిబంధనలు ఉల్లంఘించిన వాణిజ్య సము దాయాలపై కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా గృహ విని యోగానికి కేటాయించిన ఎ ల్పీజీ గ్యాస్ సిలిండర్లను వా ణిజ్య అవసరాలకు అక్రమం గా వినియోగిస్తున్న ఘటనలు గమనించబడిన నేపథ్యంలో, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాణిజ్య సముదాయాల వద్ద రెండు రోజులుగా అవగాహన కల్పించబడింది అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలి యజేశారు. ఇకనుండి చట్ట విరుద్ధంగా గృహ అవసరాల కు వినియోగించే గ్యాస్, వా ణిజ్య పరంగా ఉపయోగిం చిన వారిపై చట్ట ప్రకారం కేసు లు నమోదు చేయబడతాయ ని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ, ప్రభుత్వం సబ్సిడీతో ప్ర జలకు అందిస్తున్న గృహ విని యోగ గ్యాస్ సిలిండర్లను హో టళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెం టర్లు, ఇతర వ్యాపార సంస్థల్లో వినియోగించడం చట్ట విరుద్ధ మని స్పష్టం చేశారు. ఇటువం టి చర్యలు ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధమే కాకుండా, ప్రజ ల ప్రాణ భద్రతకు కూడా ము ప్పు కలిగిస్తాయని తెలిపారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు విని యోగించడం వల్ల గ్యాస్ లీకే జీ, అగ్ని ప్రమాదాలు వంటి ప్ర మాదాల జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అం దువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా 8 బృందాలచే తనిఖీలను నిర్వహించడం జ రుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్ర కారం చర్యలు తీసుకోబడతా యని తెలియజేశారు. వ్యాపా ర సముదాయాలు ఇకపై ఎవ రైనా గృహ వినియోగ గ్యాస్ ను అక్రమంగా వాణిజ్య ప్ర యోజనాలకు వినియోగిస్తు న్నట్లు గుర్తిస్తే, వారి పై చట్టపర మైన చర్యలు తీసుకుంటామ ని హెచ్చరించారు. ప్రజలు కూ డా తమ పరిసరాల్లో ఇటువం టి అక్రమ వినియోగం గమనిం చినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు స మాచారం అందించాలని కోరా రు. సమాజ భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహ రించాలని పిలుపునిచ్చారు.



## కొత్త ఎమ్మార్వో ను సన్మానించి న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఇచ్చోడ, మార్చి 23, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండలానికి నూత నంగా వచ్చిన తహసిల్దార్ ఇ మ్రాన్ ని ఇచ్చోడ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు ఘణంగా స న్మానించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళెం నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధి కార ప్రతినిధి కుమరం కోటే శ్వర్, డిస్టిక్ సర్పంచ్ ఫోరం ప్రె సిడెంట్ బోరిగామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, బోథ్ నియోజ క వర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, మాజీ ఎంపిటిసి జాహేద్, ఇ చ్చోడ మండల్ మైనార్టీ చైర్మ న్ రషీద్, ఏఎంసీ డైరెక్టర్ దూ దిరాం, షేక్ జహీర్, మాజీ స ర్పంచ్ సిహెచ్ రామదాసు, మాజీ వార్డ్ మెంబర్ లక్ష్మి, బొర్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి గ్రామ శివారులో గంజాయి మొక్కలు స్వాధీనం

**సిరికొండ, మార్చి 23, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలోని పో చంపల్లి గ్రామ శివారులో గల ఒక చేనులో సాగు చేస్తున్న గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని ఆ రైతును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ట్లు ఇచ్చోడ సిఐ సిహెచ్ రమే ష్ తెలిపారు. ఆదివారం ఉద యం 11.00 గంటలకు పో చంపల్లి గ్రామ శివారులో గల చెనులో నేరస్తుడు జాదవ్ కైలాష్ గా/శీ అమరసింఘ్, వ: 45, ని: డొంగర్ గావ్ గ్రామము ఇంద్రవెల్లి మండలం గంజాయి మొక్కలు సాగు చేస్తున్నాడని సమాచారం రాగా తాను, సిరి కొండ ఎస్ ఐ సిబ్బంది, సిరి కొండ ఏఈఒ తో కలిసి తనిఖీ చేయగా జాదవ్ కైలాష్ యొ క్క చెనులో 7 గంజాయి మొ క్కలు దొరికాయి అని తెలి పారు. ఆ గంజాయి మొక్కల ను స్వాదినపరుచుకొని నింది తుడు జాదవ్ కైలాష్ ను అరే స్ట్ చేసి రిమాండ్ కు తర లించ డం జరిగిందని పేర్కొన్నారు. ఎవరైనా తమ చెనులో గంజా యి మొక్కలను సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం నుండి రావాలిసిన పథకాలు రైతు బందు, రైతు భీమా నిలి పివేయడం జరుగుతుందని సిఐ పేర్కొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డిపిఓ

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 23, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం డిపిఓ ఆఫీస్ ఎదురుగా సోమవారం మధ్యాహ్నం జిల్లా పంచాయ తీ అధికారి జి రమేష్ రిబ్బనా కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాబోయే వేసవి దృష్టిలో ఉంచుకొని కలె క్టర్, డిపిఓ, డి ఎల్ పి ఓ, ప్ర భుత్వ కార్యాలయాల్లో దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ ప ని నిమిత్తం జిల్లా కేంద్రానికి వ చ్చే ప్రజల దాహర్తి తీర్చడం కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పా టు చేసినట్లు డిపిఓ జీ రమేష్ డి ఎల్ పి ఓ ఫనిందర్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఏవో కృ ష్ణ కుమార్ ఆదిలాబాద్ ఎంపీ ఓ ఆనంద్, డిపిఓ డిఎల్ పిఓ కార్యాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**ఎమ్మెల్యేను కలిసి విన్నవించి న సర్పంచి దినేష్**

**సిరికొండ, మార్చి 23 (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలం ధర్మసాగ ర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కి తగిన నిధులు ఇవ్వాలని ఆ పంచాయతీ సర్పంచ్ జాదవ్ దినేష్ బిక్కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని కలిసి ధర్మసాగర్ గ్రామపంచా యతీ అభివృద్ధి గురించి విన్న వించారు.

## ఇచ్చోడ షాది ఖానా అభివృద్ధి కి నిధులు ఇవ్వండి

**మంత్రి అజారుద్దీన్ ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**ఇచ్చోడ, మార్చి 23, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కేంద్రంలో షాదీఖాన అభివృద్ధి కొరకు రూ. 3 కోట్ల 65 లక్షలు మం జూరు చేయాలని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ విజ్ఞప్తి చేశా రు. సోమవారం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారు ద్దీన్ ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా స్పందిం చిన మంత్రి మాట్లాడుతూ త ప్పకుండా త్వరలోనే అనిల్ జాదవ్ కోరికను మన్నించి షా దీఖాన మంజూరు చేస్తామని తెలిపారు.

## స్టిల్ ఫోటోగ్రాఫర్స్ ఆఫ్ తెలు గు టెలివిజన్, డిజిటల్ మీడి యా నూతన కార్యవర్గం

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి):** స్టిల్ ఫోటోగ్రాఫర్స్ అఫ్ తెలు గు టెలివిజన్ డిజిటల్ మీడి యా ఎన్నికల్లో గెలిచిన స భ్యులు ఫెడరేషన్ వారి సమ క్షంలో ప్రమాణ స్వీకారం చేశా రు. ప్రెసిడెంట్ గా గుత్తి శంకర్, సెక్రటరీ గా శ్రీకాంత్, ట్రెజరర్ గా సి హెచ్ ఈశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ గా కట్టల శ్రీని వాస్, రాంబాబు, ఎక్సక్యూటి వ్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రసన్న కుమార్,జాయింట్ సెక్రటరీ గా జగన్, సురేష్, ఆర్గనైజింగ్ సె క్రెటరీస్ గా విక్కి,సూర్యకాంత్ ఈసీ మెంబెర్స్ గా రామ చం ద్రుడు, మహేష్, జనార్ధన్, వి నోద్, సిద్దార్థ్, మధు,నరేష్ కుమార్, శివకుమార్ లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్ని కైన ఈ నూతన కార్యవర్గం స భ్యులు సోమవారం పదవి బా ధ్యతలు ప్రమాణ స్వీకారం చేశారు.



# ప్రభుత్వ లక్ష్యాలను సమర్థ వంతంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి పోర్టల్ లో నమోదై న ఫిర్యాదులను నెల రోజుల్లో గా పరిష్కరించాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ప్రజల అ ర్జీలను ఆయన స్వయంగా స్వీ కరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పను లు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబం ధించి మొత్తం 93 అర్జీలు రా వడం జరిగిందని, వాటి పరి ష్కారానికి అవసరమైన చర్య లు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారు ల సమీక్షలో కలెక్టర్ మాట్లాడు తూ ప్రజావాణి (సిపిజి ఆర్ ఎ ఎంఎస్) ద్వారా అందే ఫిర్యా దులను 30 రోజుల్లోపు పరి ష్కరించాలని, మండల స్థా యిలో ఎంపిడిఓలు, ఇతర అ ధికారులు క్షేత్రస్థాయిలో పర్య వేక్షించి, యాక్షన్ టేకెన్ రిపో ర్టలను పోర్టల్‌లో అప్‌లోడ్ చే యాలన్నారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రా కుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పీల్ కేసులను రెండు మూడు రోజుల్లోనే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే భోజన నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, కొత్త మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సకాలంలో అందించాలని, పరిశు భ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బియ్యంలో పురుగులు వచ్చినట్లైతే సరఫరాదారుల నుంచి సరుకులను తిరిగి పంపించి, నాణ్యమైనవి తెప్పించాలని ఆదేశించారు. పెంచిన రేట్ల ప్రకారం సరుకుల సరఫరా సక్రమంగా ఉండాలని, ప్రత్యేక అధికారులు వారానికి కనీసం రెండుసార్లు హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, వివిధ ప్రభుత్వ శాఖల పేరుతో ఉన్న మున్సిపల్ ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని, సంబంధిత హెచ్.ఓ.డి లు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 1 నుండి 7 వరకు నిర్వ హించే 'ఆరోగ్య వారోత్సవా ల'ను విజయవంతం చేయా లని ఆరోగ్య శాఖ అధికారు లను ఆదేశించారు. ఇందులో భాగంగా 'ఫుడ్ సేఫ్టీ మేళాలు' నిర్వహించి ప్రజల్లో అవగా హ న కల్పించాలన్నారు. అనంత రం పవిత్ర రంజాన్ మాసంలో నిరంతరం సేవలందించినందు కు గాను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బందిని అమ న్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మా నించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆ ర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీంద ర్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఏం డబ్ల్యూఓ కలీం, డిపిఓ రమే ష్, తహసీల్దార్ శ్రీనివాస్, ము న్సిపల్ కమిషనర్ రాజు, ఫౌం డేషన్ అధ్యక్షుడు అర్ఫాత్ ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారు లు, సిబ్బంది, ప్రజలు, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నా రు.

## విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి

పిడిఎస్ యు- పివైఎల్ ఘన నివాళి

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 23, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమరం భీం భవన్ లో భారత విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతిని సోమవారం ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలో పిడిఎస్ యు- పి వైఎల్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కా ర్యదర్శి కొమర అరుణ్, రవి, వంశీ, అశోక్ నాయక్, అనిల్, అరుణ్, వీరన్న, కార్తీక్ పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి పరిహారం వెంటనే ఇవ్వాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి):** ఇటీవలె అప్పుల బాధ భరిం చలేక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి పరిహార వెంటనే చెల్లించాలని రైతు స్వ రాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగీపు బొరన్న డిమాండ్ చే శారు. సోమవారం ఆదిలాబా ద్ రూరల్ మండలంలోని అర్లి (బి )గ్రామానికి చెందిన తు డుం గణపతి అనే రైతు తను పండించిన పంట సరైన దిగు బడి రాలేదని, తనకున్న బ్యాంకులో ఉన్న పంట రుణ మాఫీ కాకపోవడంతో గత రెండు రోజుల క్రితం మానసిక వేదనతో గురై తను నిర్మించు కున్న ఇంట్లోనే పురుగుల తాగి ఆత్మహత్మ చేసుకున్న కుటుం బాన్ని రైతు ఆత్మహత్యలని వారణ కమిటి, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగె పు బొర్రన్న తో పాటు గ్రామ స ర్పంచ్ ఆశరెడ్డి తో కలిసి ఆత్మ హత్య చేసుకున్న రైతు కు టుంబాన్ని కలిసి ఇంటి పెద్ద నుండి సమాచారం తీసు కు న్నారు. తనకున్న 5 ఎకరాల భూమితో పాటు తాను 18 ఎ కరాలను కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నా

## బీసీల బడ్జెట్ అంకెల గారడి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి):** తెలంగాణ బడ్జెట్‌లో బీసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసి స్తూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర సన కార్యక్రమం నిర్వహించా రు. బీసీ సబ్ ప్లాన్, కామారెడ్డి డిక్లరేషన్‌ను తక్షణమే అమ లు చేయాలని డిమాండ్ చే స్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళ రవీందర్ నేతృత్వంలో ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తాళ్ళ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తా రు, ప్రస్తుత బడ్జెట్ కేవలం అం కెల గారడి మాత్రమేనని, ఇది బీసీల సంక్షేమం కోసం కాకుం డా కేవలం ఓసీల దోపిడీ కో సం రూపొందించిన బడ్జెట్ అ ని ఆయన మండిపడ్డారు. రా ష్ట్రంలో 60 శాతానికి పైగా ఉ న్న బీసీలకు ఈ ఏడాది కేవ లం ₹12,511 కోట్లు కేటాయిం చడం హాస్యాస్పదమని విమ ర్శించారు. గత ఏడాది ₹11,500 కోట్లు కేటాయించి, అందులో కేవలం ₹2,426 కోట్లు మాత్రమే ఖర్చు చేయ డం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరా కాష్ఠ అని, మిగిలిన బడ్జెట్ ఏమైందో ప్రభుత్వం సమాధా నం చెప్పాలని డిమాండ్ చే శారు. బీసీలను నమ్మించి గొం తు కోస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ, వచ్చే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీని గద్దె దించి తీన్మార్ మల్లన్న సారథ్యంలో రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. అలాగే విద్యకు కేవ లం 8%, వైద్యానికి 4% నిధు లు కేటాయించడం అత్యంత దుర్మార్గమని, తెలంగాణ రా జ్యాధికార పార్టీ తరపున బడ్జె ట్‌లో 40 శాతం నిధులు కేటా యించాలని ప్రభుత్వాన్ని గట్టి గా డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో జైనాథ్ మండల అధ్యక్షులు పెంటపర్తి ప్రభాకర్, బేల మండల అధ్యక్షులు ఉ ప్పల్వార్ కార్తీక్, బోథ్ మండ ల నాయకులు మకునూరు ఆడెల్లు, బజార్ హత్నూర్ మండల నాయకులు మేకల గంగయ్య, జిల్లా కమిటీ సభ్య లు ఆరేపల్లి సురేష్, ఈరగొల్ల దత్తాత్రి, స్వామి యాదవ్, కిర ణ్, రామన్న, మహేశ్, అశోక్, బండి నర్సింగ్, శ్రీనివాస్,ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వెంటనే చేపట్టాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14 (ప్రజా జ్యోతి ):** భూ సేకరణ చట్టాన్ని అతిక్ర మిస్తూ ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్ట ర్, ప్రజలను పక్కదో పట్టిస్తు న్నారని మాజీ మంత్రి జోగు రామన్న మండిపడ్డారు. ఫిబ్ర వరి 13న ఎమ్మెల్యే, ఎంపీ భూమి పూజ చేసి రైల్వే అం డర్ బ్రిడ్జి పనులను ప్రారంభి స్తున్నామని గుంతలు చేసి ప్ర జలను తీవ్ర ఇబ్బందులకు గు రి చేస్తున్నారన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృ ష్ట్యా మాజీ మంత్రి జోగు రా మన్న తాంసి బస్టాండ్ లోని అండర్ బ్రిడ్జ్ పనుల సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చే స్తూ సోమవారం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ కార్యక్రమంలో దుకాణ దారులు స్థానికులు తదితరు లు పాల్గొన్నారు, స్థానికంగా గుంత తోడి వదిలేసిన ప్రదే శాన్ని జోగు రామన్న కార్యకర్త లతో కలిసి సందర్శించి పను లను ఆరా తీశారు. అలాగే వేదిక ముందు స్థానికులు వా రి బాధలను వివరించారు. అనంతరం గ్రీవెన్స్ లో జిల్లా క లెక్టర్ రాజర్ష ని కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతి పత్రం అందజేశారు. స్థా నికులు ఎదుర్కొంటున్న ఇ బ్బందులను వివరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ భూ సేకరణ చట్టాన్ని అతిక్రమించడం సరై న విధానం కాదని , కేవలం ఎ లక్షన్ల కోసమే రైల్వే అండర్ బ్రిడ్జి అంటూ లొందల తోడే రా జకీయం చేశారన్నారు. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎ దురవుతుందని, కార్మికులు పి ల్లలు, వ్యాపారులు, చిరు వ్యా పారులు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కోవాల్సి వస్తుందని పేర్కొ న్నారు.. తక్షణం కలెక్టర్ చొర వ తీసుకొని లొందలను పూ డ్చి రాకపోకలకు అనుగుణం గా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజల ఇ బ్బందుల దృష్ట్యా సొంత ఖ ర్చుతో లొందా ను పోడ్చి రాక పోకలను ప్రారంభిస్తామన్నా రు. తమపై ఎన్ని కేసులు పెట్టి న భయపడేది లేదని, ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో, యాసం న ర్సింగ్ రావు, ఇజ్జగిరి నారాయ ణ, మెట్టు ప్రహ్లాద్, యూనిస్ అక్బాని, సాజితోద్దీన్, ప్రకాష్, వెంకటేష్, దమ్మ పాల్, సలీం ఇమ్రాన్,కొండ గణేష్, దాసరి రమేష్, కస్తాల ప్రేమల,పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వర గా పరిష్కరించాలి

**ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్**

**ఉట్నూర్, మార్చి 23, (ప్రజా జ్యోతి):** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖా స్తులపై క్షేత్రస్థాయి లో పరిశీ లించి త్వరగా పరిష్కరించే వి ధంగా అధికారులు సమన్వ యంతో చర్యలు తీసుకోవా లని ఉట్నూర్ ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్ అన్నా రు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కా ర్యక్రమంలో వివిధ సమస్య ల పై ప్రజల నుంచి అర్జీలు స్వీక రించారు. ఉట్నూర్ మండలం ఉమ్రి సాలెగూడ గ్రామానికి చెందిన టెకం భీంరావ్ తమా గ్రామానికి రోడ్డు మంజూరు కల్పించాలని, బజార్ హ త్నూర్ మండలం భూతాయి గ్రామానికి చెందిన మాడవి జైతు తమ గ్రామానికి మహిళ సంఘ భవనం మంజూరు కొ రకు అర్జీ కోరారు. సిరికొండ మండలం సుంకిడి గ్రామానికి చెందిన కుంరం మధుకర్ తన కి ఏదైనా గిరిజన ఆశ్రమ పా ఠశాలలో వంట వండే పని క ల్పించాలని అర్జీ కోరారు. వి విధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇ ళ్లు, రైతు భరోసా, స్వయం ఉ పాధి పథకాల మంజూరు, వ్య వసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరి ష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

